

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 344 | ఆదివారం 2 నవంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-



# ప్రపంచ కప్ ఫైనల్స్‌లో సందడి చేసిన నారా లోకేష్

ప్రపంచ కప్ ఫైనల్స్ లో సందడి చేసిన నారా లోకేష్

ముంబయి లో మ్యాచ్ చూసిన మంత్రి లోకేష్ దంపతులు

ఐసీసీ ఛైర్మన్ జైషా ఫ్యామిలీ, సచిన్ తెందూల్కర్‌తో లోకేశ్ కుటుంబం భేటీ

నారా లోకేష్ తో పాటురాజ్యసభ సభ్యులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిసానా సతీష్ బాబు ఇతర సభ్యులు

లోకేశ్ పిలుపుతో నియోజకవర్గాల్లో స్క్రీన్స్ ఏర్పాటు


మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్స్‌లో భారత్, దక్షిణాఫ్రికా ఢీ



అంకుశం ప్రత్యేక ప్రతినిధి

ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్ 2025 ఫైనల్ మ్యాచ్ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా క్రికెట్ ఫీవర్‌తో ఊగిపోతోంది. భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరుగుతున్న టైటిల్ పోరును వీక్షించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అభిమానుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు జరిగాయి. మంత్రి నారా లోకేశ్ పిలుపు మేరకు ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు భారీ ఎల్‌ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేయడంతో పల్లె నుంచి

- మిగతా2లో







# మృతుల కుటుంబాలకు రూ. 15 లక్షలు

## చెక్కులు అందజేసిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడు

## పలాస ఆసుపత్రిలో క్షతగాత్రులకు రూ. 3 లక్షల ఆర్థిక సాయం పంపిణీ



(అంకుశం ప్రతినిధి, శ్రీకాకుళం, నవంబర్ 2):

"మేమున్నాం%ా% మీకేం కాదని" అని భరోసా ఇచ్చిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కాశీబుగ్గ వేంకటేశ్వర స్వామి ఆలయంలో గ్రిల్స్ విరిగిన ఘటనలో ప్రాణాలు కోల్పోయిన భక్తుల కుటుంబాలను పరామర్శించిన కేంద్ర%–%రాష్ట్ర మంత్రులు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ధృవీకరించారు.ఆదివారం నాడు మంత్రి అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి బాధితుల నివాసాలకు వెళ్లి వారి దుఃఖంలో భాగమయ్యారు. కష్ట సమయంలో ప్రభుత్వం తన బాధ్యతను పూర్తి చేస్తున్నదని, ప్రతి కుటుంబం వెన్నంటే నిలబడతామని హామీ ఇచ్చారు. మృతి చెందిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. 15 లక్షల చెక్కులను మంత్రులు స్వయంగా అందజేశారు. టెక్కలి నియోజకవర్గానికి చెందిన ముగ్గురు బాధిత కుటుంబాలకు చెక్కులు అందించారు. పలాస ప్రభుత్వ

- మిగతా2లో

# అవినీతిపై పోరాటానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి


## ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్ సింగ్



అంకుశం ప్రతినిధి విజయవాడ నవంబర్ 2

మన సమాజ అభివృద్ధికి అవినీతి అవరోధంగా ఉందని దాన్ని పారదోలాల్సిన అవసరం ఉందని ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్ సింగ్

- మిగతా2లో




# ఏపీలో భారీగా ఐపీఎస్‌ల బదిలీలు

21 మందికి కొత్త పోస్టింగ్‌లు

విశాఖ సిటీ డిప్యూటీ కమిషనర్‌గా మణికంఠ చందోలు

విజయవాడ సిటీ డీసీపీగా కృష్ణకాంత్ పటేల్

ఇంటెలిజెన్స్ ఎస్పీగా కె. శ్రీనివాసరావు నియామకం

# రాష్ట్ర అభివృద్ధిలో ఎర్రం నాయుడుసేవలు ఎప్పటికీ గుర్తుంటాయి

## ఎరన్నకు నివాళులు అర్పించిన రామన్న



అంకుశం ప్రతినిధి విశాఖపట్నంనవంబర్ 02 :

రాష్ట్ర అభివృద్ధిలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగాదివంగత నేత, కేంద్ర మాజీ మంత్రి, స్వర్గీయ కింజరాపు ఎర్రంనాయుడు 13వ వర్ధంతి సందర్భంగా ఆయన తనయుడు,

- మిగతా2లో

# సెంచరీ సాధించిన నియాన్

## నియాన్ 21 ఫోర్లతో 131 నాటౌట్

## పాండిచ్చేరి మొదటి ఇన్నింగ్స్ 268/4

## అండర్ 23 అంతరాష్ట్ర క్రికెట్ మ్యాచ్ మొదటి రోజు

అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి అనంతపురం నవంబర్ 02:

బీసీసీఐ కల్నల్ సికె నాయుడు ట్రోఫీ దేశీయ క్రికెట్ టోర్నమెంట్ అండర్–23 మ్యాచ్ లలో భాగంగా ఆదివారం అనంతపురం క్రీడా ప్రాంగణంలోని రాయలసీమ క్రికెట్ గ్రౌండ్లో ఆంధ్ర, పాండిచ్చేరి జట్లు తలపడ్డాయి టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పాండిచ్చేరి జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 89 ఓవర్లలో 268 పరుగులు చేసి 4 వికెట్లు కోల్పోయింది. పాండిచ్చేరి కెప్టెన్ ఓపెనింగ్ బ్యాటర్ నియాన్ (131 నాటౌట్) తనదైన శైలిలో ఆడుతూ సెంచరీని నమోదు చేసుకున్నాడు గ్రౌండ్ నలుమూలల బౌండరీలు కొడుతూ సెంచరీను పూర్తి చేసుకున్నాడు. నియాన్ 256 బంతుల్లో 21 ఫోర్లతో 131 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు. మరో బ్యాటర్ నితిన్ 128 బంతుల్లో 3 సిక్సర్లు, 3 ఫోర్లతో 49 పరుగులు చేసి వెనుతిరిగాడు. ఆంధ్ర బౌలర్లు కామిల్, సుమిత్, ఆదిత్యా రెడ్డి, హేమంత్ ఒక్కొక్క వికెట్ తీసుకున్నారు ఈ మ్యాచ్ లకు అంపైర్లుగా అభిజిత్, దేశముఖ్, వాసుకి, స్కోరర్ గా షణ్ముఖం, చైతన్య నిర్వహించారు. ఈ మ్యాచ్ ను డి.శివకుమార్ జనరల్ మ్యానేజర్ ఏసీఏ, ఆదిత్య వర్మ ఆపరేషన్ మ్యానేజర్ ఏసీఏ, పి.శ్రీ నిరంజన్ లాజిస్టిక్స్ ఏసీఏ, భీమలింగా రెడ్డి సెక్రెటరీ ఎడిసిఏ, సాగర్ చౌదరి సౌత్ జోన్ అడ్మిన్ మ్యానేజర్, షబ్బీర్ ట్రెజరర్ ఎడిసిఏ పర్యవేక్షించారు.





# ఏపీలో భారీగా ఐపీఎస్‌ల బదిలీలు

**అంకుశం ప్రతినిధి అమరావతి నవంబర్ 2** ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖలో భారీ మార్పులు చోటు చేసుకున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 21 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీల్లో పలు కీలక విభాగాలకు, జిల్లాలకు కొత్త అధికారులను నియమించారు.
ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. విశాఖపట్నం సిటీ డిప్యూటీ కమిషనర్‌గా మణికంఠ చందోలు, విజయవాడ సిటీ డిప్యూటీ కమిషనర్‌గా కృష్ణకాంత్ పటేల్ నియమితులయ్యారు. సైబర్ క్రైమ్, సీఐడీ ఎస్పీగా అధిరాజ్‌సింగ్ రాణా, ఇంటెలిజెన్స్ ఎస్పీగా కె. శ్రీనివాసరావు, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా ఈ.జి అశోక్‌కుమార్‌కు బాధ్యతలు అప్పగించారు.వీరితో పాటు మరికొందరికి కూడా కీలక పోస్టింగ్‌లు ఇచ్చారు. విజయవాడ సిటీ ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్‌గా షేక్ షరీన్ బేగం, మహిళల భద్రత విభాగం సీఐడీ ఎస్పీగా వి.రత్న, విజయనగరం ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్‌గా రవిశంకర్ రెడ్డి, సీఐడీ ఎస్పీగా ఆర్.గంగాధర్ రావు, ఆర్గనైజేషన్స్ అసిస్టెంట్ ఐజీగా టి.పనసారెడ్డి, ప్లానింగ్ అండ్ కోఆర్డినేషన్ అసిస్టెంట్ ఐజీగా పి.వెంకటరత్నం నియమితులయ్యారు.
డీజీపీ కార్యాలయంలో ట్రైనింగ్ అసిస్టెంట్ ఐజీగా ఎం.సత్తిబాబు, ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్‌లో రూరల్ డిప్యూటీ కమిషనర్‌గా బి.లక్ష్మీనారాయణ, ఈగల్ ఎస్పీగా కేఎమ్ మహేశ్వర రాజు, ఎన్టీఆర్ కమిషనరేట్‌లో సైబర్ క్రైమ్స్ కమిషనర్‌గా కృష్ణ ప్రసన్న బాధ్యతలు చేపట్టనున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అదనపు ఎస్పీగా పంకజ్ కుమార్ మీనా, శ్రీసత్యసాయి జిల్లా అదనపు ఎస్పీగా సురన అంకిత మహావీర్, జంగారెడ్డి గూడెం ఏఎస్పీగా ఆర్ సుస్మిత, చింతూరు ఏఎస్పీగా హేమంత్ బొడ్డు, పార్వతీపురం ఏఎస్పీగా మనీషా వంగలరెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

## పలాస కాశీబుగ్గ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తోక్కుసులాట ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు కొనసాగుతుంది.

**తప్పుడు ప్రచారాల చేసిన వారి పై చర్యలు**

**విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి,**




**అంకుశం ప్రతినిధి విశాఖపట్నం,నవంబర్ 02.**పలాస కాశీబుగ్గ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై పోలీసులు ఆరా తీస్తూ,కేసు దర్యాప్తు పూర్తి స్థాయిలో కొనసాగుతుంది అని,ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వాస్తవాలు వెలుగులోకి తెచ్చే దిశగా పోలీసులు కృషి చేస్తున్నారు అని విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి, ఒక ప్రకటన ద్వారా తెలిపారు.ఈ ఘటనపై కేసు దర్యాప్తు, సామాజిక మాధ్యమాల్లో కొంతమంది అవాస్తవాలు, అసత్య మరియు దుష్ప్రచారాలు చేస్తున్న నేపథ్యంలో, ఆదివారం శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయంలో విశాఖపట్నం డీఐజీ గోపీనాథ్ జట్టి, శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి, విజయనగరం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్,డీఎస్పీలు ఇతర పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ ౹ "సామాజిక మాధ్యమాల్లో అవాస్తవాలు, అసత్య సమాచారం వ్యాప్తి చేయడం చట్టరీత్యా తీవ్రమైన నేరం.ఇటువంటి పోస్టులు, వీడియోలు,వ్యాఖ్యలు చేస్తున్న వారి వివరాలు సేకరిస్తున్నాం.పోస్టులు పెట్టిన వివరాలు,లొకేషన్ ఆధారంగా గుర్తించి, అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని ఆయన హెచ్చరించారు.ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ౹ప్రజలు వాస్తవాలను తెలుసుకోకుండా సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు. పోలీసు శాఖ అధికారిక సమాచారం మాత్రమే నమ్మి, శాంతి భద్రతలకు సహకరించాలి అని డీఐజీ సూచించారు.జిల్లా ఎస్పీ శ్రీ కె.వి. మహేశ్వర్ రెడ్డి, ఆధ్వర్యంలో కాశీబుగ్గ తొక్కిసలాట కేసు దర్యాప్తు కొనసాగుతోంది అని, పోలీసులు అన్ని కోణాల్లో ఘటనపై విశ్లేషణ చేపట్టి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోనున్నట్లు రేంజ్ డిఐజి తెలిపారు.

# ఘర్షణలతో బిజీగా ఉంచాలనేది భారత్ వ్యూహం



భారత్‌పై పాకిస్థాన్ మరోసారి పిచ్చి ప్రేలాపనలు చేసింది. అఫ్గాన్‌తో ఘర్షణల నేపథ్యంలో పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ భారత్‌పై నిందలు మోపారు. ఘర్షణలతో తమను బిజీగా ఉంచాలనే వ్యూహాలను భారత్ అనుసరిస్తోందని ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఆరోపించారు. అఫ్గాన్ తో ఘర్షణల విషయంపై ఖవాజా పదే పదే భారత్‌పై నిందలు మోపేందుకు ప్రయత్నిస్తున్నారు. అఫ్గాన్‌తో తాజా ఘర్షణలు ఆపేందుకు ఖతార్, తుర్కియే చేస్తున్న మధ్యవర్తిత్వ ప్రయత్నాలు ఆశాజనకంగా ఉన్నాయని ఖవాజా అన్నారు. అయితే, తూర్పు, పశ్చిమ సరిహద్దుల ఘర్షణల్లో తాము నిమగ్నమయ్యేలా భారత్ ప్రణాళికలు రచిస్తోందని ఆరోపించారు. అఫ్గాన్ ఘర్షణలు, ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావిస్తూ ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అఫ్గానిస్థాన్ మాజీ అధ్యక్షుడు అష్రఫ్ ఘనీ కాలం నుంచి భారత్ తమపై పరోక్ష యుద్ధం చేస్తోందని ఆరోపించారు. దీనికి సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయన్నారు. అవసరమైతే వాటిని బయటపెడతామన్నారు. ఇంతకు ముందు కూడా భారత్ తరఫున అఫ్గాన్ పరోక్ష యుద్ధం చేస్తోందంటూ ఆసిఫ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా తమ దేశంలో అఫ్గాన్ వాసులు అక్రమంగా ఉండటాన్ని పాక్ అంతర్జాతీయ స్థాయిలో లేవనెత్తిందని ఆసిఫ్ పేర్కొన్నారు. అఫ్గాన్ నుంచి ఏదైనా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు జరిగితే.. దానికి ఆ దేశమే జవాబుదారీగా ఉంచే నిబంధనలు చర్చల్లో ఉన్నాయన్నారు. తమవైపు నుంచి ఎలాంటి శత్రు కార్యకలాపాలు జరగడం లేదన్నారు. అఫ్గానే కాల్పుల విరమణ ఉల్లంఘనకు పాల్పడుతోందని ఆరోపించారు. ఇటీవల పాక్-అఫ్గాన్ సరిహద్దుల్లో నెలకొన్న ఘర్షణల నేపథ్యంలో ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత క్షీణించాయి. ఈ క్రమంలో కాల్పుల విరమణ కొనసాగింపునకు రెండు దేశాలు ఇటీవల అంగీకరించాయి. వీటి మధ్య సయోధ్య కుదిర్చేందుకు తుర్కియే, ఖతార్‌లు ప్రయత్నిస్తున్నాయి. నవంబరు 6న ఇరుదేశాల మధ్య మరోసారి చర్చలు జరగనున్నాయి.

# హెజ్‌బొల్లాకు మరో ఎదురు దెబ్బ



**జెరూసలేం:** హెజ్‌బొల్లా ,హమాస్‌లపై ఇజ్రాయెల్ జరుపుతున్న భీకర దాడులతో పశ్చిమాసియా రగులుతూనే ఉంది. ఇప్పటికే ఈ మిలిటెంట్ సంస్థల అగ్రనేతలను ఐడీఎఫ్ మట్టుబెట్టింది. ఈక్రమంలోనే హెజ్‌బొల్లాకు చెందిన రద్వాన్ ఫోర్స్‌పై ఐడీఎఫ్ దాడికి దిగింది. ఈ దాడిలో రద్వాన్ ఫోర్స్‌కు చెందిన నలుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. వీరిలో ఒకరు హెజ్‌బొల్లాకు ఆయుధాల సరఫరా, ఉగ్రవాద మౌలిక సదుపాయాల పునరుద్ధరణలో కీలక పాత్ర పోషించినట్టు ఐడీఎఫ్ వెల్లడించింది. ఈ దాడి శనివారం రాత్రి రమాన్ ప్రాంతంలో జరిగినట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్ ఉత్తర కమాండ్ ఆధ్వర్యంలో వైమానిక దళాలు ఈ ఆపరేషన్‌ను చేపట్టాయి. రద్వాన్ ఫోర్స్ ఉగ్రవాదుల్ని మట్టుబెట్టాయి. ఐడీఎఫ్ ఆపరేషన్‌పై ఇజ్రాయెల్ రక్షణశాఖ మంత్రి యోవ్ గాలాంట్ స్పందించారు. హెజ్‌బొల్లా నిప్పుతో చెలగాటం ఆడుతోంది. వారు మమ్మల్ని రెచ్చగొడుతున్నారు. గత ఒప్పందం ప్రకారం, కాల్పుల విరమణ జరగాలి. హెజ్‌బొల్లా తన ఆయుధాలను సమర్పించి, దక్షిణ లెబనాన్ నుంచి వెనక్కి వెళ్లిపోవాలని లెబనాన్ ప్రభుత్వం ఆదేశించింది. కానీ ఆ సంస్థ అలాచేయడం లేదు. కాల్పులకు తెగబడుతోంది. దీనికి ప్రతిగా మేము మా దాడులను కొనసాగిస్తాం. అవసరమైతే మరింత ముమ్మరంగా స్పందిస్తాం. ఇజ్రాయెల్ తన భద్రతా చర్యలను గరిష్ట స్థాయిలో కొనసాగిస్తుంది. ఉత్తర ప్రాంత నివాసితులకు ముప్పు కలిగించే ప్రయత్నాలను మేము ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము' అని ఆయన హెచ్చరించారు

## సూపర్ మార్కెట్‌లో భారీ పేలుడు.. 23 మంది మృతి




మెక్సికోలోని ఓ సూపర్‌మార్కెట్‌లో భారీ పేలుడు సంభవిం చింది. ఈ ఘటనలో 23 మంది ప్రాణాలు కోల్పోయారు. 12 మంది గాయపడ్డారు. శనివారం హెర్మోసిల్లోలోని వాల్డో సూపర్‌మార్కెట్‌లో ఈ ఘటన జరిగింది. మృతుల్లో చిన్నారులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర గవర్నర్ అల్ఫోన్సో దురాజో ఈ ఘటనను ధ్రువీకరించారు. పేలుడు సంభవించిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. పేలుడుకు గల స్పష్టమైన కారణం ఇంకా తెలియరాలేదు. ప్రమాద ఘటనపై అల్ఫోన్సో ఓ వీడియోలో మాట్లాడారు. ఇది చాలా బాధాకరమైన ఘటన అని.. ప్రియమైనవారిని కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు తాము అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షేన్‌బామ్ ఎక్స్ ద్వారా దీనిపై స్పందించారు. ఈ ప్రమాద ఘటన తనను కలచివేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. రాష్ట్ర గవర్నర్ అల్ఫోన్సోతో మాట్లాడినట్లు తెలిపారు. సహాయక చర్యల కోసం రెస్క్యూ సిబ్బందిని పంపించాలని అంతర్గత వ్యవహారాల కార్యదర్శి రోసా ఐసెలా రోడ్రిగ్జ్‌ను ఆదేశించినట్లు తెలిపారు.

## ప్రపంచ కప్ ఫైనల్స్ లో సందడి చేసిన నారా లోకేష్

-మొదటిపేజీ తరువాయి

పట్నం దాకా సందడి వాతావరణం నెలకొంది. ఈ ఉత్సాహాన్ని మరో స్థాయికి తీసుకెళుతూ, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) విజయవాడలో ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళా క్రికెట్ మ్యాచ్ కోసం ఇందిరాగాంధీ స్టేడియంలో ప్రత్యేకంగా 'ఫ్యాన్ పార్క్'ను ఏర్పాటు చేసింది. ఇక్కడ ఏర్పాటు చేసిన భారీ స్క్రీన్‌పై మ్యాచ్ చూసేందుకు నగరవాసులు, క్రికెట్ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ సందర్భంగా ఏసీఏ అధ్యక్షుడు, టీడీపీ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ, "భారత జట్టు ఫైనల్‌కు చేరడం గర్వకారణం. అందులోనూ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌కు చెందిన క్రీడాకారిణి శ్రీ చరణి ఆడటం మాకు రెట్టింపు సంతోషాన్నిస్తోంది. అభిమానులంతా ఇక్కడికి వచ్చి టీమిండియాకు మద్దతు తెలపాలి" అని కోరారు.

**తిరుమలలో ప్రత్యేక పూజలు**

మరోవైపు, భారత జట్టు ప్రపంచకప్ గెలవాలని ఆకాంక్షిస్తూ తిరుమలలో ప్రత్యేక పూజలు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డు సభ్యుడు డాలర్స్ దివాకర రెడ్డి శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడారు. "ఈరోజు ఫైనల్ మ్యాచ్ జరుగుతోంది. టీమిండియా మంచి స్కోరు చేసి, వికెట్లు తీసి, దక్షిణాఫ్రికాపై ఘన విజయం సాధించాలని శ్రీ వేంకటేశ్వర స్వామిని ప్రార్థించాం" అని తెలిపారు.

**ప్రపంచ కప్ ఫైనల్స్ లో సందడి చేసిన నారా లోకేష్**

ముంబయి లో జరిగిన క్రికెట్ మ్యాచ్ ను మంత్రి లోకేష్, ఆయన సతీమణి బ్రాహ్మణి ఆదివారం ముంబయి లో క్రికెట్ తిలకించారు. ఈ సందర్భంగా క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్, ఐసీసీ ఛైర్మన్ జైషా ఫ్యామిలీని

విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేశ్ కుటుంబ సభ్యులు కలిసి ఫోటోలు తీసుకున్నారు. ఈ సందర్భంగా తన జీవితంలో ఇది ఒక 'ఫ్యాన్ బాయ్ మోమెంట్' అంటూ లోకేశ్ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. క్రికెట్, యువత భాగస్వామ్యం, భారత క్రీడా భవిష్యత్తుపై వారితో చర్చలు జరిగినట్లు తెలిపారు. నారా లోకేష్ తో పాటు రాజ్యసభ సభ్యులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు ఇతర అసోసియేషన్ సభ్యులు వెంట ఉన్నారు

## మృతుల కుటుంబాలకు రూ. 15 లక్షలు

-మొదటిపేజీ తరువాయి

సామాజిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు రూ. 3 లక్షలు చొప్పున ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేశారు.ఈ ఘటనలో అనుకోని రద్దీ, ఆలయ నిర్వాహకుల తగిన ఏర్పాట్ల లోపం కారణమై ప్రమాదం సంభవించినట్లు అధికారులు వివరించారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రైవేటు ఆలయం కావడంతో నిర్లక్ష్యం చోటుచేసుకుని ఉండొచ్చని, అయినప్పటికీ ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుని సమగ్ర విచారణ చేపడుతుందని స్పష్టం చేశారు. "ఈ దుర్ఘటనను రాజకీయాలకు అన్వయించడం సరికాదు. మానవ తప్పిదం కనిపించకపోయినా, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది" అని మంత్రి అన్నారు. "బాధితుల్లో ఎక్కువ మంది మహిళలు ఉండటం ఎంతో బాధాకరం. వారు ఎదుర్కొంటున్న పరిస్థితి మాటల్లో చెప్పలేనిది. కానీ ప్రభుత్వం మీ వెన్నంటే ఉంది. మీ కుటుంబాల పునరావాసం, అవసరమైన సహాయం అన్ని విధాలా అందిస్తాం. మీ కోసం మేమున్నాం అని మంత్రులు హామీ ఇచ్చారు.

## అవినీతిపై పోరాటానిక ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

-మొదటిపేజీ తరువాయి

అన్నారు.. విజిలెన్స్ అవేర్నెస్ వీక్ -2025 లో భాగంగా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఆదివారం ఉదయం సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్ సింగ్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజున అవినీతికి వ్యతిరేకంగా విజిలెన్స్ అవేర్ నెస్ వీక్ ను చేపట్టడం జరుగుతుందన్నారు. నవంబర్ రెండో తారీకు వరకు దీనిపై ప్రజల్లో దేశవ్యాప్తంగా అవగాహన కల్పిస్తారన్నారు. అవినీతికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించడానికి విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా సైకిల్ ర్యాలీని చేపట్టామన్నారు. రాష్ట్రంలో విజయవాడ, విశాఖపట్టణం, తిరుపతి లలో కూడా సైకిల్ ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధికి అడ్డుగోడగా ఉన్న అవినీతిని పారదోలాల్సి ఉందన్నారు. అవినీతి అనేది రెండువైపులా అంటే ఇచ్చే వారు పుచ్చుకునే వారిపై ఆధారపడి ఉంటుందన్నారు. ఏదైనా అవినీతిపై మీరు ఫిర్యాదు చేయాలనుకుంటే 1064 కు కాల్ చేయవచ్చాన్నారు. దీనిపై వెంటనే అవినీతి నిరోధక శాఖ చర్యలు తీసుకుంటుందన్నారు.. అవినీతిపై పోరాటంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుంచి మనకి చాలా సపోర్టు ఉందని తెలిపారు.. ఉదయమే సైకిల్ ర్యాలీలో పాల్గొన్న అందరికీ ధన్యవాదాలుతెలియజేస్తున్నామన్నారు.. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి ప్రారంభమైన సైకిల్ ర్యాలీ బెంజ్ సర్కిల్ బందరు రోడ్డు మీదుగా పోలీస్ కంట్రోల్ రూమ్ నుండి ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం కు చేరుకుంది. సైకిల్ ర్యాలీలో ఎసిబి డైరెక్టర్ శ్రీమతి ఆర్. జయ లక్ష్మి, హెడ్ క్వార్టర్స్ అడిషనల్ ఎస్పీ సుధాకర్, అడిషనల్ ఎస్పీలు మహేందర్, దిలీప్ కిరణ్, ఏసీబీ అధికారులు, యువత పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధిలో ఎర్రం నాయుడుసేవలు ఎప్పటికీ గుర్తుంటాయి

### ఎరన్నకు నివాళులు అర్పించిన రామన్న

-మొదటిపేజీ తరువాయి

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు అనంతరం ఎర్రం నాయుడుకి ఘన నివాళులు అర్పించారు. తొలుత శ్రీకాకుళం నగరంలోని ఎనభై అడుగుల రహదారిలో విగ్రహానికి, కోడి రామూర్తి మైదానం సమీపంలోని ప్రజా సధన్ వద్ద గల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తదితరులు పాల్గొన్నారు. అక్కడి నుండి నిమ్మాడ చేరుకున్న రామ్మోహన్ నాయుడు.. రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు తో కలసి ఎర్రన్న ఘాట్ కి చేరుకున్నారు. కుటుంబ సభ్యులతో కలసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణ, బగ్గు రమణమూర్తి, నేతలు గౌతు శ్యామ సుందర శివాజీ, కింజరాపు హరివర ప్రసాద్, కింజరాపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్రో ఖాతాలో బాహుబలి విజయం

భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రయోగించిన సీఎంఎస్03 ప్రయోగం విజయవంతమైంది. బాహుబలి రాకెట్ ఎల్‌వీఎం3-ఎం5 రాకెట్ కమ్యూనికేషన్ శాటిలైట్‌ను నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టింది. సీఎంఎస్-03 సమాచార ఉపగ్రహం బరువు 4410 కిలోలు. ఇప్పటి వరకు భారత్ ప్రవేశపెట్టిన ఉపగ్రహాల్లో అన్నింటికంటే ఇదే అతిపెద్దది కావడం విశేషం. ఏపీలోని శ్రీహరికోట అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి ఆదివారం సాయంత్రం 5.26 గంటలకు రాకెట్‌ను ఇస్రో నింగిలోకి పంపింది. దాదాపు అరగంటకుపైగా ప్రయోగించిన రాకెట్ విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టినట్లుగా ఇస్రో ప్రకటించింది. ఈ సందర్భంగా ప్రయోగం విజయవంతం అవడంపై ఇస్రో ఛైర్మన్ వీ నారాయణన్ శాస్త్రవేత్తలను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రయోగం విజయవంతం కావడం ఆనందంగా ఉందన్నారు. విజయంలో కీలకపాత్ర పోషించిన అందరికీ ధన్యవాదాలు చెప్పారు. ఈ ప్రయోగంతో భారత్ మరో ఘనత సాధించిందని తెలిపారు. శాస్త్రవేత్తలు, సిబ్బంది కృషితోనే ఇదంతా సాధ్యమైందని పేర్కొన్నారు. చంద్రయాన్-3 చంద్రుని దక్షిణ ధ్రువంలో దిగడంతో ఎల్‌వీఎం3 భారత్‌కు కీర్తిని తెచ్చిపెట్టిందని.. నేడు అత్యంత బరువైన ఉపగ్రహాన్ని విజయవంతంగా మళ్లీ విజయాన్ని సాధించిందన్నారు. ఈ మిషన్ కోసం రాకెట్ పనితీరుతో పాటు పేలోడ్ సామర్థ్యాన్ని పెంచాల్సి వచ్చిందన్నారు. ఈ శాటిలైట్ మల్టీబ్యాండ్ కమ్యూనికేషన్ ఉపగ్రహమని.. దాదాపు 15 సంవత్సరాలు సేవలు అందించేలా రూపొందించా మన్నారు.

# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి





**- పంపనూరు ఆలయ అధికారులు, పోలీసులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం**

**- పంపనూరు ఆలయంలో ఎమ్మెల్యే సునీత ప్రత్యేక పూజలు**

**అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 2:** కార్తీక మాసంలో పంపనూరు సుబ్రమణ్యస్వామి క్షేత్రానికి ఎక్కువ మంది భక్తులు వస్తారని.. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. ఆదివారం ఉదయం ఆమె పంపనూరు క్షేత్రాన్ని సందర్శించారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, శ్రీ మంజునాథ స్వామి, పార్వతి అమ్మవార్లను దర్శించుకుని.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఎమ్మెల్యే సునీతకు ప్రత్యేకంగా ఆశీర్వచనాలు అందజేశారు. ఆ తర్వాత భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్తీక మాసం కావడంతో భక్తులు ఎక్కువగా రావటాన్ని ఆమె గమనించారు. ఆలయం సౌకర్యాలపై భక్తులతో మాట్లాడి తెలుసుకున్నారు. అత్యంత పవిత్రమైన కార్తీక మాసంలో భక్తులు ఎక్కువగా వస్తుంటారని అందుకు తగిన విధంగా ఏర్పాట్లు ఉండాలన్నారు. పోలీసులు ప్రత్యేక రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు, ఇతర మౌళిక వసతులు కల్పించాలని ఆమె ఆదేశించారు.....

# అనంతలో 03న కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**- : జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**అంకుశం న్యూస్ అనంతపురం, నవంబర్ 02 :** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోని కలెక్టరేట్లో ఈ నెల మూడో తారీఖున ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని మీకు ఏ సమస్య ఉన్నమీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు.

- అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.



ఈనెల 03వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ :- ఈనెల 03వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడిని ఖండించాలి : బొమ్మెర వరప్రసాద్

**టేకులపల్లి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కాంగ్రెస్ నాయకులు ధ్వంసం చేయడం హేమమైన చర్య అని టేకులపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొమ్మెర వరప్రసాద్ ఖండించారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు లేని సమయాన అదునుగా చూసుకొని ప్రజాపాలన అని చెప్పుకునే కాంగ్రెస్ రౌడీ నాయకులు అరాచకాలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. జిల్లాలో పలు సమస్యలు పైన గళమెత్తి ప్రశ్నిస్తుంటే అభివృద్ధి చేయలేక దౌర్జన్యలకు పాల్పడుతున్నారని, నిరాధార మైన ఆరోపణలతో ఫర్నిచర్ దగ్ధం చేయడం అటవిక చర్య అన్నారు. అభివృద్ధి చేయక ప్రశ్నిస్తే దాడులకు పాల్పడడటమేనా ప్రజాపాలన అని ప్రశ్నించారు. ఇలాంటి దాడులకు పాల్పడితే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మండల బీఆర్ఎస్ పా ఉపాధ్యక్షులు బానోత్ రామా,యకులు జాలాది అప్పారావు, భూక్యాలాలు నాయక్, ఆమెడ రేణుక, ఆంగోతు లక్పతి, నానబాల బిక్షం, జర్పుల రాజు, కొండ బత్తుల శ్యాం, కొత్త చిట్టి రాజు, వాంకుడోత్ సందీప్, బి రాంబాబు ఉన్నారు

## ప్రభుత్వ పెద్దల అండతోనే మణుగూరు బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి : ఏనుగుల రాకేశ్ రెడ్డి

**హైదరాబాద్ :** మణుగూరు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై పక్కా ప్రణాళిక తోనే, ప్రభుత్వ పెద్దల అండతోనే దాడి జరిగింది అని బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకత్వానికి ఈ దాడి అద్దం పడుతుంది అని మండిపడ్డారు. భద్రాద్రి రాముడున్న భద్రాద్రి కొత్తగూడెంను కాంగ్రెస్ రాజ్యం రావణ కష్టంగా మారుస్తుంది. ఆ సమయంలో కార్యాలయంలో కార్యకర్తలు ఉంటే హత్య చేసేవారే. ఇన్నాళ్లు ప్రశాంతంగా ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాను, కొత్తగూడెంను కాంగ్రెస్ ప్రభుత్వం హత్య రాజకీయాలకు, అరాచకాలకు అడ్డా చేసింది. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వర్ రావు ముగ్గురు మంత్రులు ఖమ్మంను మూడు ముక్కలాట ఆడుతూ, ఆగం పట్టిస్తున్నారు అని ధ్వజమెత్తారు. 10 ఏళ్లు పచ్చగా ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాను రక్త శిక్తం చేయడమే ప్రజా పాలన లక్ష్యమా? కాంగ్రెస్ పార్టీ నాయకులు మా పార్టీ ఆఫీసు మీద దాడి చేయొచ్చు. కానీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను, మంత్రులను ఉమ్మడి ఖమ్మం, కొత్తగూడెం జిల్లా ప్రజలు ఉరికించి కొడతారు. నిజంగా ఈ దాడి ప్రభుత్వ కనుసన్నల్లో జరగకపోతే తక్షణమే దాడిలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేసి, కేసు నమోదు చేసి జైల్లో వేయాలి. ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా దాడిలో పాల్గొన్న వారిని కనీసం 2 ఏళ్లు నగర బహిష్కరణ చేయాలి అని ఏనుగుల రాకేశ్ రెడ్డి డిమాండ్ చేశారు.

# పనుల ప్రణాళికల్ని సిద్ధం చేయండి

**- ఎంపీడీఓలు, మున్సిపల్ అధికారులకు పరిటాల శ్రీరామ్ సూచన**

**- 15వ ఆర్థిక సంఘం నిధులపై అధికారులతో సమావేశం**




**అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 2:** ప్రజల ఇబ్బందులు తీరేలా, అలాగే గ్రామాలు, కాలనీల్లో సమస్యలు తీరేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సూచించారు. 15వ ఆర్థక సంఘం నిధుల విడుదల నేపథ్యంలో ఆయన నియోజకవర్గంలోని తాడిమర్రి, బత్తలపల్లి, ధర్మవరం, ముదిగుబ్బ ఎంపీడీఓలు, ధర్మవరం మున్సిపల్ కమిషనర్లతో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ధర్మవరంలోని శ్రీరామ్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో మండలాలు, పట్టణానికి చెందిన టీడీపీ ముఖ్య నాయకులు కూడా పాల్గొన్నారు. మండలానికి ఎంత మేర నిధులు రావచ్చు.. వాటితో ఎలాంటి పనులు చేయబోతున్నారన్న అంశాల గురించి చర్చించారు. ఇటీవల నియోజకవర్గ వ్యాప్తంగా మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమం నిర్వహించినప్పుడు ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఇందులో గ్రామాల్లో తాగునీరు, స్మశాన వాటికలు, డ్రైనేజీలు, రోడ్లువంటివి ఉన్నాయన్నారు. ముందుగా వీటికి ప్రధాన్యత ఇస్తూ పనుల రూపకల్పన చేయాలని శ్రీరామ్ సూచించారు. ప్రధాన్యత వారిగా పనులు చేపట్టాలన్నారు. ధర్మవరం పట్టణంలోని అన్ని వార్డుల్లో సమస్యలు చెప్పారని.. వాటి పై దృష్టి సారించాలని కమిషనర్ తో అన్నారు. ముందుగా గ్రామాలు, కాలనీల్ని ఒకసారి పరిశీలించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు..

# ఆలయాల పవిత్రతను కాపాడతాం

**- ప్రభుత్వ విప్ రాయదుర్గంఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు**

**అంకుశం న్యూస్ రాయదుర్గం సెప్టెంబర్ 2:** మురిడి ఆంజనేయ స్వామి ఆలయంలో అర్చకుడికి న్యాయం చేయాలనే విషయంలో తాను ఇచ్చిన లేఖ పై వివాదం చెలరేగడం తనకు చాలా బాధ కలిగించిందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆవేదన వ్యక్తపరిచారు. ఈ అంశంపై సోషల్ మీడియాలో కొందరు చేస్తున్న వివాదంపై ఆయన శనివారం మీడియాకు వివరణ ఇచ్చారు. అనంతశయన అనే అర్చకుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు డి హీరేహాల్ పోలీస్ స్టేషన్లో గతంలో కేసు నమోదయిందన్నారు. ఆ ఫిర్యాదు ఆధారంగా అప్పట్లో అతన్ని ఆలయ అర్చకత్వం నుంచి సస్పెండ్ చేశారన్నారు. ఆ తరువాత భార్య భర్తలు ఇద్దరు రాజీపడి కోర్టులో కేసు కొట్టి వేసిన తర్వాత తమ కూతురుతో కలసి తనవద్దకు పలుమార్లు వచ్చి కుటుంబాన్ని ఆదుకోవడానికి సహాయం చేయమని విన్నవించారన్నారు. గతంలో తన ప్రవర్తన సక్రమంగా లేని కారణంగా సస్పెన్షన్ కు గురైన వ్యక్తికి లేఖ ఇవ్వనని తాను చెప్పానన్నారు. తర్వాత ఆ గ్రామ నాయకులు, మండల నాయకులు లేఖ ఇమ్మని చెప్తే ఐదు నెలల క్రితం లేఖ ఇవ్వడం జరిగిందన్నారు. ఒక పవిత్రమైన ఆలయంలో అర్చకత్వం చేసే విషయంలో వివాదం ఉన్నప్పుడు లేఖ ఇచ్చి ఉండకపోయి ఉంటే బాగుండేదన్నారు. అయితే లేఖ ఇచ్చినంత మాత్రాన ఆలయంలో అతన్ని అర్చకుడిగా పునఃనియామకం జరగలేదని స్పష్టం చేశారు. ఐదు నెలల



క్రితం ఇచ్చిన ఆ లేఖ పైన అధికారులతో తదుపరి ఎలాంటి సంభాషణలు తాను జరపలేదన్నారు. ఒకవేళ నిజంగా నియామకం జరిగి ఉంటే అది మరింత బాధ కలిగించే అంశంగా ఉండేదన్నారు. అలా జరగలేదు కాబట్టి ఎవరికి ఎలాంటి నష్టం వాటిల్ల లేదని వివరించారు. దీనిపై కొందరు వివాదం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. అయినా ఇది నైతిక ప్రవర్తనకు సంబంధించిన అంశం కాబట్టి వివరణ ఇవ్వాల్సిన బాధ్యత ఓ ప్రజాప్రతినిధిగా తనపై ఉందన్నారు. ఎవరైనా ఫిర్యాదుదారులు, ప్రజలు ఇబ్బందిలో సాయం కోరినప్పుడు సహాయం చేసే క్రమంలోనే ఈ లేఖ కూడా ఇవ్వడం జరిగింది మినహా దాని వెనుక ఎలాంటి ఆర్థిక, స్వార్థపరమైన ప్రయోజనాలు ఆశించ లేదన్నారు. భవిష్యత్తు లో ఇలాంటివి తలెత్తకుండా మరింత జాగ్రత్త వహిస్తానన్నారు. ఆలయాల పవిత్రత కాపాడే విషయంలో రాబోయే రోజుల్లో మరింత అప్రమత్తతతో ఉంటానని ప్రజలకు తెలియజేస్తున్నానని కాలవ వివరణ ఇచ్చారు.

## విద్య, వైద్యమే ఈ ప్రభుత్వానికి మొదటి ప్రధాన్యత

**- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా పరిటాల శ్రీరామ్**

**- ఇద్దరికి రూ.89.88వేల చెక్కులు అందజేసిన శ్రీరామ్**




**అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 2:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని ఈ ప్రభుత్వానికి విద్య, వైద్యమే మొదటి ప్రధాన్యత అని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ధర్మవరం మండలం దర్శినమలకు చెందిన అంజనాబాయికి 70వేలు, ముదిగుబ్బ మండలం రాఘవంపల్లికి చెందిన వినయ్ కు 19వేల రూపాయల చెక్కులను అందజేశారు. లబ్ధిదారులు ప్రభుత్వానికి, శ్రీరామ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ వైద్యం విషయంలో ఈ ప్రభుత్వం ఎక్కడా రాజీ పడటం లేదన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలకు ఎక్కడా ఆటంకం కల్గకుండా ప్రభుత్వం చూస్తోందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలు అందని వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్టు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అడిగిన వెంటనే సాయం చేస్తున్నారని శ్రీరామ్ అన్నారు...

## శభాష్ శ్యామ్ శ్రీనిత్ రెడ్డి

**- ఆదర్శ పాఠశాల విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే పరిటాల సునీత**

**- అమరావతిలో జరగబోయే మాక్ అసెంబ్లీకి ఎంపికైన శ్రీనిత్ రెడ్డి**



**అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 2:** అమరావతిలో జరగబోయే మాక్ అసెంబ్లీకి ఎంపికైన విద్యార్థి శ్యామ్ శ్రీనిత్ రెడ్డిని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అభినందించారు. రాప్తాడు మండలంలోని ఆదర్శ పాఠశాలలో భారత రాజ్యాంగం" అంశంపై రాప్తాడు నియోజకవర్గ స్థాయిలో వకృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో ఆరు మండలాల విద్యార్థులు పాల్గొనగా.. ప్రతిభ చూపిన ఆరుగురు విద్యార్థులకు తిరిగి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో స్థానిక ఆదర్శ పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి శ్యామ్ శ్రీనిత్ రెడ్డి మాక్ అసెంబ్లీకి ఎంపికయ్యారు. ఆదర్శ పాఠశాల విద్యార్థితో పాటు ఉపాధ్యాయులు ఎమ్మెల్యే పరిటాల సునీతను అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులను ఆమె అభినందించారు. శాలువా కప్పి సన్మానించారు. ఈనెల 26న జరగబోయే మాక్ అసెంబ్లీలో కూడా ప్రతిభ చూపించి..రాప్తాడు నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే సునీత సూచించారు...

## కనకదాసు జయంతిరాష్ట్ర అధికార పండుగను ఘనంగా నిర్వహిద్దాం..

**- ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు**

**- 7న కళ్యాణ్ దుర్గం కు నారా లోకేష్**

**- ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలియజేసిన ఉపాధ్యాయ సంఘ నాయకులు**



**అంకుశం న్యూస్ కళ్యాణ్ దుర్గం నవంబర్ 2:** రాష్ట్ర ప్రభుత్వము ఆధ్వర్యంలో భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్టకు ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాబోతున్నందున ప్రతి ఒక్కరిని కలసి ఆహ్వానించాలని, భారీ ఎత్తున ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తెలిపారు.. కురుబలకు ప్రాధాన్యత ఇస్తూ భక్త కనకదాసు సర్కిల్ ను ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారికి ఉపాధ్యాయ సంఘాలు మరియు కురుబసంఘం నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..

## పుట్టపర్తిలో 3న కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**- అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు**

**- జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్**



శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, అక్టోబరు 02::** శ్రీ సత్య సాయి జిల్లాలోని పుట్టపర్తి పట్టణంలోఈ నెల 3న సోమవారం ఉదయం శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా ‘»meekosam.ap.gov.in లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చున్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు. కలెక్టరేట్లో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇంటర్ విద్యార్థినిలకు ఉపాధి సౌకర్యం ఉచిత కుట్టు శిక్షణ తరగతులు ప్రారంభం!



**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 2:** ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో ఇంటర్ విద్యార్థినిలకు ఉచితంగా కుట్టు శిక్షణ తరగతులు కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్. వనిత వాణి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ చట్టా వెంకటనారాయణ,(బెంగళూరు) బండివేణుగోపాల్ ధర్మవరం వారి సహాయ సహకారముతో ఈ ఉపాధి కల్పన సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. ఉత్సాహం వున్న ఇంటర్ విద్యార్థినిలకు ఈ శిక్షణ భవిష్యత్ లో వారికీ ఉపయోగ పడుతుందన్నారు.

# బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన తెలుగు తేజం ఎర్రన్నాయుడు

**- విజయవాడ పార్లమెంట్ కార్యాలయంలో ఎర్రన్నాయుడు వర్ధంతి కార్యక్రమం**

**- నివాళులర్పించిన ఎంపీ కేశినేని శివనాథ్, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న**

**అంకుశం న్యూస్ విజయవాడ నవంబర్ 2:** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన తెలుగు తేజం ఎర్రన్నాయుడు అందరి వాడంటూ దివంగత టిడిపి నేత, కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు సేవలను ఎంపీ కేశినేని శివనాథ్ గుర్తు చేసుకున్నారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఎర్రన్నాయుడి 13వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం జరిగింది. ఎంపీ కేశినేని శివనాథ్ , మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న తో కలిసి ఎర్రన్నాయుడు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రాజకీయాల్లోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే జాతీయ స్థాయి నాయకుడిగా ఎదిగిన కొద్దిమందిలో ఎర్రన్నాయుడు ఒకరన్నారు. సుదీర్ఘ కాలంపాటు శ్రీకాకుళం ఎంపీగా పదవీ బాధ్యతలు చేపట్టి...కేంద్ర మంత్రిగా వ్యవహరించారని , మూడు దశాబ్దాల పాటు గెలుపోటములతో సంబంధం లేకుండా రాజకీయాల్లో రాణించారన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుంచి తుదిశ్వాస విడిచే వరకు తెలుగుదేశంలోనే కొనసాగారన్నారు. నిత్య కృషీవలుడిగా పేరుపొందిన ఎర్రన్నాయుడ్ని ఆదర్శంగా తీసుకుని ప్రజలకు సేవ చేస్తామన్నారు.




ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొప్పన భవకుమార్, టిడిపి నాయకులు వి. నరసింహ చౌదరి, కె.జగన్ మోహన్, మాదిగాని గురునాథం, డాక్టర్ సంకె విశ్వనాథం,కొడూరు ఆంజనేయ వాసు, టి.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ సాయి యాదవ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం, కడప జట్ల విజయం

**- అర్ధ సెంచరీలతో ఆకట్టుకున్న మోక్షజ్ఞ తేజ్ (84), పంకజ్ మీనా (51) సమీర్ (59), తహీర్ (63)**

**- నెల్లూరు తొలి ఇన్నింగ్స్ 186 ఆలౌట్, అనంతపురం 242 ఆలౌట్. నెల్లూరు రెండో ఇన్నింగ్స్ 159/6**

**- కర్నూలు తొలి ఇన్నింగ్స్ 125 ఆలౌట్, కడప 68/2, కర్నూలు రెండో ఇన్నింగ్స్ 58/4**




**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి కడప నవంబర్ 02** :ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కడపలో నిర్వహిస్తున్న ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అండర్ 14 అంతర్ జిల్లా క్రికెట్ మ్యాచ్ లో అనంతపురం, కడప జట్లు విజయం సాధించాయి. నెల్లూరు పై అనంతపురం మొదటి ఇన్నింగ్స్ లో 56 పరుగుల ఆధిక్యాన్ని నెలకొల్పింది. అనంతపురం బ్యాటర్లు మోక్షజ్ఞ తేజ్ 84, పంకజ్ మీనా 51 పరుగులు అర్ధ సెంచరీలు సాధించారు వీరిద్దరూ కలిసి 4వ వికెట్ కు 109 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడంతో అనంతపురం జట్టుకు మొదటి ఇన్నింగ్స్ లో ఆధిక్యం లభించింది. ఓవర్ నైట్ స్కోర్ 86/3 పరుగులతో ఇన్నింగ్స్ ను ప్రారంభించిన అనంతపురం 83.4 ఓవర్లలో 242 పరుగులకు ఆలౌట్ అయింది. మోక్షజ్ఞ తేజ్ 113 బంతుల్లో 17 ఫోర్లతో 84 పరుగులు, పంకజ్ మీనా 161 బంతుల్లో 7 ఫోర్లతో 51 పరుగులు, కృతిక్ సాయి 62 బంతుల్లో 4 ఫోర్లతో 23 పరుగులు సాధించారు. నెల్లూరు బౌలర్లు మొదటి ఇన్నింగ్స్ లో సాయి చరణ్ 4 వికెట్లు, తేజోధర్ రెడ్డి 2 వికెట్లు, సాకేత్ 2 వికెట్లు, ముకేష్ 1 వికెట్ తీసుకున్నారు. రెండో ఇన్నింగ్స్ ను ప్రారంభించిన నెల్లూరు ఆట ముగిసే సమయానికి 45 ఓవర్లలో 159 పరుగులకు 6 వికెట్లు కోల్పోయింది. నెల్లూరు బ్యాటర్లు సమీర్ 106 బంతుల్లో 10 ఫోర్లతో 59 పరుగులతో నాటౌట్ గా నిలవగా కిన్ను కిషల్ 29 పరుగులు తీశారు. అనంతపురం బౌలర్లు రోహితేశ్వర్ రాజు 3 వికెట్లు, కృతిక్ సాయి, ఆహిల్ రాజా, దేవస్కంద తలా ఒక్కొక వికెట్ తీసుకున్నారు. అనంతపురం మొదటి ఇన్నింగ్స్ లో 56 పరుగులు ఆదిక్యం సాధించడంతో నెల్లూరు పై విజయం సాధించింది, కె.రోహిత్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికయ్యాడు

**కడప వర్సెస్ కర్నూలు**

కడప వైయెస్ఆర్ ఏసీఏ మైదానంలో మరోసారి ముని అద్భుతంగా బౌలింగ్ చేసి 3 వికెట్లు తీసుకున్నాడు ఓవర్ నైట్ స్కోర్ 68/2 పరుగులతో ఇన్నింగ్స్ ప్రారంభించిన కడప 249/8 పరుగులకు మొదటి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. కడప బ్యాటర్లు తహీర్ 116 బంతుల్లో 1 సిక్స్, 10 ఫోర్లతో 63 పరుగులు, అఖికం ఖాన్ 115 బంతుల్లో 7 ఫోర్లతో 49 పరుగులు, అభినివేశ్ రెడ్డి 63 బంతుల్లో 1 సిక్స్, 6 ఫోర్లతో 39 పరుగులు తీశారు. కర్నూలు బౌలర్లు సూర్య 3 వికెట్లు, అంకిత్ 2 వికెట్లు, హేమంత్, గౌతమ్, హస్సన్ ఒక్కొక వికెట్ తీసుకున్నారు. కర్నూలు రెండో ఇన్నింగ్స్లో ఆట ముగిసే సమయానికి 31 ఓవర్లలో 58 పరుగులకు 4 వికెట్లు కోల్పోయింది రిషి 22 పరుగులు, మోక్షజ్ఞ రెడ్డి 22 పరుగులు తీశారు. కడప బౌలర్ ముని 3 వికెట్లు, మోనిష్ 1 వికెట్ తీసుకున్నారు. కడప కర్నూల్ పై 124 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆదిక్యం సాధించడంతో కడప విజయం సాధించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా ముని ఎంపికయ్యాడు

# నవంబర్ 3నుంచి 34 బీసీ కార్పొరేషన్ల చైర్మన్లతో ఆత్మీయ సమావేశాలు

**- మంత్రి సవిత ఆధ్వర్యంలో మూడ్రోజుల పాటు నిర్వహణ**

**- విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో...**

**- చైర్మన్లు, డైరెక్టర్ల విధులు, బాధ్యతల రూపకల్పనపై నిర్ణయం**

**అంకుశం ప్రతినిధి అమరావతి : నవంబర్ 2:** మారుతున్న అభిరుచులకు అనుగుణంగా కుల, చేతివృత్తులకు ఆధునిక హంగులు సమకూర్చుతూ, చేతివృత్తుదారులకు గౌరవప్రదమైన జీవనంతో కూడిన ఆర్థిక భరోసా కల్పించే దిశగా సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రతి కుటుంబం నుంచి ఒకరిని వ్యాపారవేత్తగా తీర్చిదిద్దాలనే లక్ష్యంలో భాగంగా ఆదరణ 3.0తో పాటు స్వయం ఉపాధి పథకాల కింద కుల, చేతివృత్తిదారులకు అత్యాధునిక పరికరాలు అందించాలని యోచిస్తోంది. దీర్ఘకాలిక ఉపాధి అందించాలనే సంకల్పంతో ప్రణాళికలు రూపొందిస్తోంది. దీనిలో భాగంగా బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వివిధ కులాల కార్పొరేషన్ చైర్మన్లతో సోమవారం నుంచి మూడ్రోజుల పాటు ఆత్మీయ సమావేశాలకు శ్రీకారం చుట్టింది. ఈ సమావేశాల్లో ఆయా చేతివృత్తిదారులకు ఎటువంటి ఆధునిక పరికరాలు అందించాలనే విషయమై ఆయా కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, కుల సంఘాల ప్రతినిధులతో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత భేటీ కానున్నారు. సోమ, మంగళ, బుధవారాల్లో విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో ఆత్మీయ సమావేశాలు నిర్వహించనున్నారు. ఇప్పటికే ఈ సమావేశాలకు సంబంధించిన సమాచారాన్ని ఆయా కార్పొరేషన్ల పాలకమండళ్ల సభ్యులకు, కుల సంఘ పెద్దలకు సమాచారమందించారు. రాష్ట్రంలో బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వివిధ కులాలకు చెందిన 57 కార్పొరేషన్లు ఉన్నాయి. వాటిలో 34 కార్పొరేషన్లకు పాలక మండళ్లను కూటమి ప్రభుత్వం నియమించింది. త్వరలో మిగిలిన పాలక మండళ్లను సైతం నియమించే ప్రక్రియ ఇప్పటికే చేపట్టింది. మొదటిరోజు 10 కార్పొరేషన్ చైర్మన్లతో... సోమవారం మూడ్రోజుల పాటు విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో ఆత్మీయ సమావేశాలు నిర్వహించనున్నారు. మొదటి రోజు ఆత్మీయ సమావేశానికి 10 కార్పొరేషన్ చైర్మన్లను, డైరెక్టర్లను, ఆయా కుల సంఘాల పెద్దలను బీసీ సంక్షేమశాఖ అధికారులు ఆహ్వానించారు. శెట్టి బలిజ, కళింగ, కురుబ/కురుమ, పద్మశాలి, నగరాలు, గవర, వన్యకులక్షేత్ర, కుమ్మరి శాలివాహన, గౌడ, రజక కార్పొరేషన్లకు చెందిన పాలక మండళ్లతో మంత్రి సవిత భేటీ కానున్నారు.



**రెండో రోజున ఏడు పాలక మండళ్లతో...**

రెండో రోజైన మంగళవారం నాయీబ్రాహ్మణ, అగ్నికులక్షత్రియ, వడ్డెర, కొప్పుల వెలమ, వాల్మీకి/బోయ, తూర్పు కాపు/గాజుల కాపు, యాదవ కార్పొరేషన్ పాలక మండళ్లతో మంత్రి సవిత ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నారు.

## గొట్లూరు లో ఎన్.ఎస్ ఎస్ వాలంటీర్లచే జీఎస్టీ పై అవగాహన -ర్యాలీ!

**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 2:** మండల పరిధిలోని గొట్లూరు గ్రామంలో ఐదవ రోజు ఎన్. ఎస్. ఎస్ ప్రత్యేక శిబిరము కొనసాగింపులో భాగంగా కే హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ధర్మవరం ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ల చేత జి.ఎస్.టి పై భారత ప్రభుత్వం కల్పించిన వెసులుబాటు అదే విధంగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందిస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాలను గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్థిక, బ్యాంకింగ్ జీరో బ్యాలెన్స్ ఖాతా, తెరవడంపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి ప్రజాలకు/వినియోగదారులకు అవగాహన కల్పించారు అని తెలిపారు. ప్రధాన మంత్రి రోజ్ గారి యోజన , సుకన్య సమృద్ధి యోజన ,వ్యక్తిగత , కుటుంబ బీమా, కుటుంబ రక్షణకు ఉపయోగపడే వివిధ పథకాలను గ్రామ ప్రజలకు వివరించి, గొట్లూరు గ్రామంలో ర్యాలీ కార్యక్రమం విజయవంతమైంది అన్నారు. అనంతరం అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నందు యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా బి.గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ పి. నరసమ్మ విచ్చేశారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీ. ధనుంజయ, బి.ఆనంద్, టి.లక్ష్మీనారాయణ, టి.చంద్ర కళా, ఎన్. ఎస్. ఎస్. వాలంటీర్లు , విద్యార్థులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలుపాల్గొన్నారు.



## అనంత వెంకట్రామిరెడ్డి అక్రమ ఆస్తుల చిట్టా విప్పుతాం

**- అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**- 41వ డివిజన్ జనశక్తి నగర్ లో 100కుటుంబాలు పార్టీలో చేరిక**

**- అర్బన్ నియోజకవర్గాన్ని టీడీపీ కంచుకోటగా మారుస్తామన్న దగ్గుపాటి**





**అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 2:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అనంతపురం నగరంలోని 50 డివిజన్లు, 4 పంచాయతీల్లో తామే గెలుస్తామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని 41వ డివిజన్ జనశక్తి నగర్ కు చెందిన మైనార్టీ నాయకుడు మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో 100 కుటుంబాలు వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే దగ్గుపాటి వారికి కాలనీలో కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి పార్టీలో చేరినట్లు రఫీ తెలిపారు. ఎమ్మెల్యే దగ్గుపాటితో కలిసి అనంతపురం నగరాభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, అలాగే మైనార్టీల విషయంలో ప్రభుత్వం చూపుతున్న చొరవ చూసి ఎంతో మంది పార్టీలోకి వస్తున్నారన్నారు. మంత్రి నారా లోకేష్ ప్రత్యేకించి మైనార్టీల విషయంలో ఎక్కువగా ఆలోచిస్తున్నారన్నారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ అనంతపురం నగరానికి చెందిన నిజాం దుబాయిలో చిక్కుకుంటే.. ఎంబసీతో మాట్లాడి తిరిగి అనంతపురం రప్పించారన్నారు. అనంతపురం నగరంలో ఇప్పటికే సీఎంఆర్ఎఫ్ చెక్కులు గతంలో ఎప్పుడూ లేనివిధంగా అందించారన్నారు. అయితే ఇందులో సగానికి పైగా మైనార్టీలకే సాయం అందినట్టు చెప్పారు. ఈ ప్రభుత్వానికి మైనార్టీలు పట్ల చిత్తశుద్ధి ఇది అన్నారు. అనంతపురం నగరంలో అతి పెద్ద సమస్యగా ఉన్న డంపింగ్ యార్డ్ లో చెత్త లేకుండా చేస్తున్నామన్నారు. రోడ్లు, డ్రైనేజీలు కూడా గత ఐదేళ్లలో జరగని పనులు ఈ 16 నెలల్లో చేసి చూపిస్తున్నామన్నారు. మేయర్ వసీం అమూల్ బేబిలా తన అంకుల్ ఏమి చెబితే అది మాట్లాడుతున్నారన్నారు. తన అంకుల్ 450 ఎకరాలు సంపాదించారంటే.. కాదు 86 ఎకరాలేనని చెబుతున్నారన్నారు. ఇప్పటికే సర్వే నెంబర్లతో సహా అన్ని ఆధారాలు బయటకు తీశామని త్వరలోనే వాటిని ప్రజల ముందు ఉంచుతామన్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో టిడిపి వారిని నామినేషన్లు వేయనివ్వకుండా దౌర్జన్యాలు చేసే అడ్డుకున్నారన్నారు. కానీ ఈ 16 నెలల చేసిన అభివృద్ధితో మేము అన్ని స్థానాల్లో గెలవబోతున్నామన్నారు. నాకు టికెట్ ఇచ్చినప్పుడు అనంతపురం స్థానాన్ని గెలిపించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు కానుకగా ఇస్తానని చెప్పానని.. చెప్పిన మాట ప్రకారం అనంతపురం స్థానాన్ని గెలిచామన్నారు. అలాగే రెండు ఎంపీ స్థానాలు, 14 అసెంబ్లీ స్థానాలు కూడా గెలుస్తామన్నామని.. అవి కూడా గెలిచి చూపించామన్నారు. వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో నగరంలోని 50 డివిజన్లు, 4 పంచాయతీల్లో కూడా గెలుస్తామని.. అనంతపురం నగరాన్ని టిడిపి కంచుకోటగా మారుస్తామన్నారు. తమ ప్రభుత్వం పట్ల ప్రజలకు ఎంతో నమ్మకం ఉందని.. అందుకే సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు మూడు లక్షల మందికి పైగా స్వచ్ఛందంగా తరలివచ్చి గ్రాండ్ సక్సెస్ చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చేసిన స్వచ్ఛందంగా పార్టీలోకి వస్తున్నారని.. వారికి తగిన ప్రాధాన్యం కల్పిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, టిడిపి రాష్ట్ర నాయకుడు పొట్లూరి హరికృష్ణ, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, బెస్త సాధికార సంఘం రాష్ట్ర సమితి సభ్యుడు చేపలహరి, టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, బీసీ సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, మాజీ ఎంపీపీ ఇస్మాయిల్, టిడిపి నాయకులు ఓంకార్ రెడ్డి, రియాజ్, పెద్దమారప్ప, దళావాయి, కుమార్, లోకేష్ ఆచారి, షేక్షావలి, రాధా, మణెమ్మ, చౌడమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు సీఐటీయు జిల్లా కార్యదర్శి

**తాండూర్ :** దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ అన్నారు. తాండూర్ మండలం కేంద్రంలోని హమాలీ కార్యాలయంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నవంబర్ 15, 16న జరుగనున్న సీఐటీయూ 3వ జిల్లా మహాసభల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్టుబడిదారులకు అనుగుణంగా వారికి లాభాలు చేకూర్చే విధంగా లేబర్ కోడ్స్ అమలు చేయాలని చూస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంచుతూ జీవో 282 ను తెచ్చిందని, పని గంటలు తగ్గించాల్సిన ప్రభుత్వమే పని గంటలు పెంచుతూ కార్మికులను శ్రమ దోపిడీకి గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. లేబర్ కోడ్స్ రద్దుకు ఐక్య పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్మిక రంగ సమస్యల పరిష్కారానికి జిల్లా మహాసభలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మాజీ జిల్లా అధ్యక్షులు సంకె రవి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దాగం రాజారాం, గ్రామ పంచాయతీ, కార్మికులు మహమ్మద్ ఆకలి అలీ, బాబా అక్బర్ అలీ, రైస్ మిల్ అండ్ బజార్ హమాలి సంఘం నాయకులు కార్మికులు చింతపురి లక్ష్మణ్, తాండూర్ మల్లేష్, తొగరి శ్రీను, కొప్పుల స్వామి, కొమ్మ శంకర్, పుర్ర రాగులయ్య, బుద్ధార్థి శంకర్, ఐ శంకర్, కొండు రాగులు, రాజయ్య, పూదరి తిరుపతి, పుట్ట రమణ, కార్మికులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ నిరసన

**తాండూర్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఆపరేషన్ సింధూర్‌పై, దేశ సైనికులపై చేసిన వ్యాఖ్యలు సైనికులను అవమానించడమేనని బీజేపీ నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు తాండూరు మండల కేంద్రంలోని ఐబీ సెంటర్‌లో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సైనికులు తమ కుటుంబాలను వదిలి రాత్రనకా, పగలనకా దేశానికి సేవ చేస్తా ఉంటే రేవంత్ రెడ్డి వారి సేవలను గుర్తించకపోగా వారిని అవమానిస్తూ మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. వెంటనే దేశ సైనికులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత సైనికులు ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పిన విషయం ముఖ్యమంత్రికి తెలియదా అని అన్నారు . జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఓట్లు వేస్తేనే ప్రభుత్వ పథకాలు కొనసాగుతాయని మాట్లాడటం కాంగ్రెస్ పార్టీకి ఓటమికి నిదర్శనమని అన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దూడపాక భరత్ కుమార్, జిల్లా కార్యదర్శి రామగౌని మహీధర్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవ రాయలు, సీనియర్ నాయకులు పులగం తిరుపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్ధం మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శులు పుట్ట కుమార్, మామిడి విగ్నేష్, మండల ఉపాధ్యక్షులు రేవెల్లి శ్రీనివాస్, మండల కార్యదర్శి